క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: హిమాయత్‌సాగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ఏఈ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డాన్ బాస్కో ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు మైకెల్ కాలనీ, వినాయక్‌నగర్, డిడి కాలనీ, కాళీమందిర్, ఎన్ఎఫ్‌సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయానగర్, అరుణోదయనగర్, సంధ్యానగర్, జీఆర్ నగర్, మంచన్‌పల్లి ఎన్‌క్లేవ్, బండ్లగూడ జాగీరు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ద్వారకానగర్, బాలాజీనగర్, గాయత్రీనగర్, యాదవమిత్ర కాలనీ, వికాస్‌నగర్, ప్రశాంత్‌నగర్, ఎన్ఎఫ్‌సి కాలనీ, మల్లికార్జుననగర్, బండ్లగూడ మెయిన్ రోడ్డు, షిరిడి సాయి బాబా కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ కోత ఉంటుందన్నారు. మరమ్మత్తుల కారణంగా కోత విధిస్తున్నామని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు మానసహిల్స్, మానసా వ్యాలీ, గాంధీనగర్ గ్రామం, సొదమ్మ దేవాలయం, కొత్వాల్‌గూడ, ఎన్ఐఆర్డీ ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మాణిక్యమ్మ కాలనీ, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో ఈ కోతలు ఉంటాయన్నారు.

రాజేంద్రనగర్: చార్మినార్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ఫీడర్లలో మంగళవారం విద్యుత్ సరఫరాలో కోత ఉన్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వీకర్‌సెక్షన్ కాలనీ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు వీకర్‌సెక్షన్ కాలనీ, అత్తాపూర్, రాంబాగ్, సాగర్ ఎర్త్ మోర్, తేజస్వీనగర్ కాలనీ, హుడా కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హుడా కాలనీ, పాండురంగానగర్, శివాజీనగర్, సీసీఎండీ, సిక్‌చౌనీ తదితర ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు.

హెచ్ఐసీసీలో బోనాల పండుగ ప్రత్యేక బ్రంచ్

మాదాపూర్: బోనాల పండుగను పురస్కరించుకుని నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్‌లో ప్రత్యేక బ్రంచ్‌ను ఈనెల 16వ తేదీ ఏర్పాటు చేయనున్నారు. బ్రంచ్‌లో చికెన్, తెలంగాణ కోడిరోస్ట్, తవాఫిష్, మాంసం ధమ్ బిర్యాని, చేపల పులుసులతో సహ నోరూరించే వంకాలను అందుబాటులో ఉంచనున్నట్టు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వేన్షన్ సెంటర్ జనరల్ మేనేజర్ రూబిన్ చెరియన్ తెలిపారు. చెఫ్‌లో బృందం సాంప్రదాయ వంటకాలను వివిధ రుచులతో నగరవాసులకు అందించనున్నట్టు తెలిపారు.


12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

శంషాబాద్: విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై సర్కారు శ్రద్ధ చూపడం లేదని ఎస్ఎఫ్ఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పాటిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల భర్తీపై సర్కారుకు ఉలుకుపలుకు లేకుండా ఉందన్నారు. మౌలికవసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులుపడుతున్నారన్నారు. కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్, కౌశిక్, ప్రసాద్,దివ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

రాజేంద్రనగర్: పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఆటో డ్రైవర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్బర్ కాలనీకి చెందిన అహ్మద్ ఖాన్(38) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మద్యానికి అలవాటుపడ్డ అహ్మద్‌ఖాన్ ఆదివారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి వచ్చాడు. అంతకు ముందే అహ్మద్ ఖాన్ భార్య ఫాతిమా పక్క బస్తీలో ఉండే తల్లిగారి ఇంటికి వెళ్లింది. అక్కడికి వెళ్లి అహ్మద్ ఖాన్ భార్యను తీసుకొని ఇంటికి వచ్చాడు. కాసేపటి తరువాత ఫాతిమాను సేమియా వండాలని చెప్పడంతో ఆమె తల్లి ఇంటికి వెళ్లి అక్కడే సేమియా చేసుకొని కూతురుతో ఇంటికి పంపింది. కూతురు వచ్చి చూడగా తలుపు తీయకపోవడంతో విషయాన్ని తల్లికి వచ్చి చెప్పింది. హుటాహుటిన ఇంటి వద్దకు వెళ్లి తలుపులు బద్దలు కొట్టి చూడగా అహ్మద్‌ఖాన్ ఉరి వేసుకోని ఉన్నాడు. దీంతో విషయాన్ని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



గోల్కొండ: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం టోలిచౌకిలోని తన కార్యాలయంలో ఆయన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారు పథకానికి అవసరమైన ధ్రువపత్రాలు తప్పనిసరిగా జత చేయాలన్నారు.

బీఆర్ఎస్ హయాంలో బోనాలకు ప్రపంచ గుర్తింపు

గోల్కొండ: బీఆర్ఎస్ హయాంలో బోనాలకు ప్రపంచ గుర్తింపు వచ్చిందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం గుడిమల్కాపూర్ నియోజకవర్గంలోని ఝూంసింగ్ ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బోనాలు నిర్వహించే ఆలయాల వారికి ప్రభుత్వం తరపున మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్వాన్ నియోజకవర్గంలో బోనాలు నిర్వహించడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారన్నారు. బోనాల నిర్వహణకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. కార్వాన్ నియోజకవర్గం మొత్తం రూ.2.13 కోట్లు వివిధ ఆలయాల వారికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి. జీవన్ సింగ్, మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.



బోనాల చెక్కును అందజేస్తున్న మంత్రి తలసాని



మంత్రిని సన్మానిస్తున్న రాకేష్ తివారీ, ఆనంద్‌రావు

మంత్రి తలసానికి సన్మానం

చార్మినార్: పాతబస్తీలోని అమ్మవారి ఆలయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేస్తున్నందుకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ రాకేష్ తివారీ, గౌలిపురా కోట మైసమ్మ ఆలయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఆనంద్ రావులు ధన్యవాదాలు తెలిపారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాతబస్తీలో చెక్కుల పంపిణీకి వచ్చిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

కమిషనర్‌ను సన్మానించిన కౌన్సిలర్



కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్ లక్ష్మీప్రవల్లిక

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీకి బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్న కమిషనర్ ఎం. సురేందర్‌రెడ్డిని నార్సింగి 9వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రవల్లిక కిరణ్‌కుమార్ సోమవారం కలిసి సన్మానించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకం చేయాలని కోరారు. తమ వార్డు పరిధిలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేయాల్సి ఉందని, అందుకు అవసరమైన నిధులను కేటాయించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు జానుముస్కాన్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలి

మణికొండ: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణ, సమయపాలనపై దష్టి పెట్టి తమ లక్ష్యసాధనకు కృషి చేయాలని చైతన్యభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాల ప్రిన్సిపాల్ సీవీ నరసింహులు అన్నారు. యూజీసీ ఆదేశం ప్రకారం జీ–20 కార్యక్రమాలలో భాగంగా ప్రకారం ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే థీమ్‌తో 'జన్ భాగీధారి' ఈవెంట్ పోస్టర్‌ను ఆయన సోమవారం విడుదల చేశారు. ఈనెల 15వ తేదీ వరకు చైతన్య స్వాస్థ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగుతుందని, విద్యార్థులంతా అందులో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ లిజామేరి, స్టూడెంట్ ఎఫైర్స్ డైరెక్టర్ పీవీఆర్ రవీంద్రారెడ్డి, కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ఓ డాక్టర్ జీఎస్ఆర్ ప్రసాద్, చైతన్య స్వాస్థ క్లబ్ కోఆర్డినేటర్‌లు డాక్టర్ పివి నాగప్రపూర్ణ, డాక్టర్ ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేసిన ప్రిన్సిపాల్ నరసింహులు

పిల్లలకు ఆటలే ఆయుధం

మణికొండ: పిల్లలకు ఆటలే ఆయుధమని, వారికి నచ్చిన క్రీడను ప్రతి రోజూ ఆడించాలని డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్, పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. రాష్ట్ర మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ , లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ఈనెల 8,9 తేదీలలో క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అలకాపూర్‌లోని ఎలైట్ ఎరినా ప్లే గ్రాంట్స్‌లో నిర్వహించారు. ఆదివారం రాత్రి జరిగిన బహుమతుల ప్రధానోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు సంతోషంగా, ఆరోగ్యంగా ఎదగాలంటే ఆటలు ఎంతో అవసరమన్నారు. ఎంజీటీ చైర్మెన్ వినయ్, అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులను అందజేసిన హిప్నో పద్మాకమలాకర్

మేనేజ్‌లో జమ్ముకశ్మీర్ మార్కెట్



మేనేజ్ ఏర్పాటు చేసిన మార్కెటింగ్‌లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల కొనుగోలు దారులు

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని మేనేజ్‌లో(జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థలో) జమ్ముకాశ్మీర్ కు చెందిన వివిధ రకాల వస్తువుల మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో హైదరాబాద్‌తో పాటు ముంబయ్,కర్ణాటక, కేరళ రాష్ట్రల నుంచి కొనుగోలు దారులు పాల్గొన్నారు. జముకాశ్మీర్ హార్టికల్చర్ ప్లానింగ్ అండ్ మార్కెటింగ్ శాఖ అద్వర్యంలో ఒక రోజు అమ్మకము, కొనుగోలుదారుల సమావేశాని నిర్వహించారు. జమ్ముకశ్మీర్ వ్యవసాయ ఉత్పత్తి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతు కొనుగోలుదారులు, అమ్మకం దారుల మద్య అంతరాన్ని తగ్గించడానికే ఈ మార్కెట్‌ంగ్ అవకాశాలు ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ అగ్రికల్చర్ మొర్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



ఎస్.ఎం.హుస్సేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కె.ఆర్.రాజ్‌కుమార్

నాంపల్లి: హైదరాబాద్ జిల్లా విద్యా శాఖలో నెలకొన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేన్ అన్నారు. ఈ మేరకు నాంపల్లిలోని టీఎన్జీఓ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో పాఠశాల విద్యా శాఖ యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్ నేతృత్వంలో విద్యాశాఖలో మిడ్ డే మీల్స్ పోస్టుల భర్తీ, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా విద్యా శాఖలో 2004 అనంతరం అపాయింట్‌మెంట్ అయిన 150 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి తీసుకురావాలనే విషయాలపై టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని డాక్టర్ ఎస్.ఎం. హుస్సేన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా నేతలు వైదిక్ శస్త్ర, శంకర్, డీఈఓ యూనిట్ నేతలు ప్రేమ్‌కుమార్, ముజాహిద్, ప్రియాదేవ్ ఠాకూర్, యోగేందర్, సూర్య, జాంబయ్య, అజీజ్, అన్వర్, పరమేష్, జమీల్, శ్రీకాంత్, ప్రవీణ్, దామోదర్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామాజికాభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన

సాక్షి, సిటీబ్యూరో: నగరానికి చెందిన ఐఎంటీ హైదరాబాద్ పీజీడీఎం విద్యార్థుల కోసం మేనేజ్‌మెంట్ ఓరియేంటేషన్ కార్యక్రమం 'అభ్యుదయ్' పేరిట నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభి వృద్ధితో పాటు వృత్తి విద్యా కోర్సులు అందిస్తున్న జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, పలు కార్పొరేట్ సంస్థలతో కలిసి సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్వర్ణ భారత్ ట్రస్ట్, వితంతు పునరావాసం, అనాధల సంరక్షణ, పశువుల ఆవాసాలు,నీటి శుద్ధి కేంద్రాలు నిర్వహిస్తున్న బాలవికాస ఇంటర్నేషనల్ సెంటర్ (బీవీఐసీ)ను, టెక్ మహీంద్రా ఫౌండేషన్ లో నైపుణ్య కేంద్రాలను సందర్శించారు. ఈ విద్యార్థులలో కొందరు నిర్మాణ్ ఎన్‌జీవో నిర్వహిస్తున్న వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలను వీక్షించారు. కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా మేనేజింగ్ డెరెక్టర్ యామిని ఐఎంటీ హైదరాబాద్ చైర్ పర్సన్ (కమ్యూనిటీ కనెక్ట్) డా. రోమినా తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్స్ ఉత్పత్తి పంటల విస్తీర్ణం పెరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఏజీవర్సిటీ: ప్రస్తుతం ప్రతి ఒక్కరూ మిల్లెట్స్ ఆహారాన్ని కోరుకుంటున్నారని దానికి అనుగుణంగా మిల్లెట్స్ పంటల ఉత్పత్తి, విస్తీర్ణం బాగా పెరగాలని దీని కోసం రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని మిలెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని (ఐసీఎఆర్) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆల్ ఇండియా కోఆర్డిటెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ 58 వార్షిక సమావేశాని నిర్వహించారు. ఇందులో పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్ని మిల్లెట్స్ పై చర్చించారు.సూమారు 32 మంది మాట్లాడారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏబీవీపీ ధ్యేయం

శంషాబాద్: విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏబీవీపీ పనిచేస్తోందని ఏబీవీపీ నాయకుడు మహేష్ అన్నారు. ఏబీవీపీ జాతీయ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆర్బీనగర్ మైదానంలో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహనీయుల అడుగుజాడల్లో ఏబీవీపీ పనిచేస్తుందన్నారు. దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘమైన ఏబీవీపీ విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రదీప్, మణికంఠ, చరణ్, భార్గవ్, తిరుపతి, మేఘన తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌ను సందర్శించిన కార్పొరేటర్



మాదాపూర్‌లోని ఫ్రెష్‌లివింగ్ అపార్ట్‌మెంట్‌ను సందర్శించిన కార్పొరేటర్ హమీద్‌పటేల్ తదితరులు

మాదాపూర్: అపార్ట్‌మెంట్‌కు ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరిస్తానని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్‌పటేల్ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్స్‌ను సోమవారం సందర్శించారు. అపార్ట్‌మెంట్ వాసులు దక్షిణ, ఉత్తర దిక్కుకు రోడ్ల సమస్య ఉందని దీని వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలిపారు. దీంతో కార్పొరేటర్ హమీద్‌పటేల్ మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులకు తక్షణమే రోడ్ల పనులను ప్రారంభించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ జగదీశ్, వర్క్ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, ఫ్రెష్ లివింగ్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా సంపూర్ణ చతుర్వేద పారాయణం



చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో సంపూర్ణ చతుర్వేద పారాయణం పూజా కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ ఈనెల 14వ తేదీ వరకు రోజుకో పారాయణం పూర్తవుతుందని ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. సోమవారం అంకురార్పణ, రుత్వీకరణం, కలశస్థాపన, వేధారాదన తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి అలంకార బ్రహ్మ శ్రుంగారం ఆత్రేయాచార్యులు తెలిపారు.

శ్రీశారదాధామంలో ప్రారంభమైన నైపుణ్య శిక్షణ కేంద్రం

బండ్లగూడ: యువతకు నైపుణ్యవంతమైన శిక్షణ ఇచ్చి, నైపుణ్యత ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు విద్యా భారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శారదాధామంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యా భారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ రంగంలో 10వ తరగతి అర్హతతోనే విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. భారతదేశంలోనే విద్యా రంగంలో అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ విద్యా భారతీ అనుబంధముగా ఉన్న శ్రీ సరస్వతీ విద్యా పీఠంతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందని అపెక్స్ హైదరాబాద్ ఇంచార్జీ మురళీ అన్నారు. కార్యక్రమంలో విద్యా భారతీ దక్షిణ మధ్య క్షేత్ర కోశాధికారి పసర్థి మల్లయ్య, సరస్వతీ విద్యా పీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యా భారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి



స్కూల్ బ్యాగులతో విద్యార్థులు, నాయకులు

పేద విద్యార్థులకు చేయూత

మణికొండ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు సేవా సంస్థలు, దాతలు తమ వంతు చేయూతనందించాల్సిన అవసరం ఉందని నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎం. ప్రవీణ్‌యాదవ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 70మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, 180మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను సత్య సుందర్ హెల్పింగ్ ఫౌండేషన్ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రొత్సహించే రాబోయే రోజుల్లో వారు ఉన్నతంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పొన్న రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవి, నాయకులు మహేష్‌రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువ శాస్త్రవేత్తలు వ్యవసాయ సవాళ్లను అధిగమించాలి



శిక్షణ పూర్తి చేసుకున్న శాస్త్రవేత్తలకు పట్టాలను అందిస్తున్న అధికారులు

ఏజీవర్సిటీ: వ్యవసాయ శాస్త్రవేత్తలు గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడం ద్వారా అక్కడి ప్రజల జీవన విధానం తెలుస్తుందని వ్యవసాయంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి యువ శాస్త్రవేత్తలు అంకిత భావంతో పనిచేయాలని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ వైఎస్ ఛాన్సలర్ పద్మశ్రీ ఎ పద్మారాజు అన్నారు.ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌లో కొత్తగా రిక్రూట్ అయిన 117 మంది శాస్త్రవేత్తలు నారమ్స్‌లో శిక్షణను పూర్తి చేసుకున్నారు.సోమవారం ముగింపు సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిదిగా పాల్గోన్ని మాట్లాడారు.సమాజ హితం కోసం అధునిక సాధనాల సహాయంతో పరిశోధలను చేసి అనుభవాలను శాస్త్రవేత్తలు పంచుకోవాలని సూచించారు.ట్రెని శాస్త్రవేత్తలు 24 రాష్ట్రాల నుంచి ప్రాతినిద్యం వహించారని అన్నారు. వీరికి సర్టిపికేట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారమ్స్ డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాస్,జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు,కోర్సు కోఆర్టినేటర్ సంజీవ్ కుమార్ అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులను తీర్చిదిద్దాలి

మణికొండ: పుట్టుకతోనే ఆటిజం, దివ్యాంగులుగా పుట్టిన చిన్నారులకు సరైన విద్యను అందించి వారిని తీర్చిదిద్దాలని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మణికొండ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండిపేట మండలంలో ఇలాంటి పిల్లలకు ప్రస్తుతానికి 50మంది వరకు ఉన్నారని, వారందరినీ ఇక్కడ చేర్పించి తల్లితండ్రులు విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. ఉపాధ్యాయురాలు కె.కమల కుమారి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



దివ్యాంగుల తరగతులను ప్రారంభిస్తున్న వైస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి

సొండి కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలి

నాంపల్లి: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన జి.కిషన్‌రెడ్డిని రాష్ట్ర సొండి కుల సంక్షేమ సంఘం నేతలు కలిసి సత్కరించారు. సోమవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి ఎన్నో ఏళ్లుగా బీసీ–డీ జాబితాలో కొనసాగుతున్న సొండి కులాన్ని కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చమని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, కేంద్ర ఎన్సీబీసీ చైర్మన్‌కు సిఫారసు చేస్తూ సొండి కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలంగాణ సొండి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కదంబాల జీవనరావు తెలిపారు. ప్రధాన కార్యదర్శి రత్నాల మురళి, ఉపాధ్యక్షులు గజరావు నాగరాజు, కోశాధికారి కదంబాల ధర్మరాజు, సహ కార్యదర్శి కదంబాల సురేష్ కుమార్ పాల్గొన్నారు.



కిషన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కదంబాల జీవనరావు

గోల్కొండ ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి కృషి

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి మంజూరైన నిధులతో వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. ఆస్పత్రి రోడ్లు తదితర వాటికి మంజూరైన పనుల విషయంపై సోమవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో ఆస్పత్రి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.1.30 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అయితే తెలంగాణ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈఈ రాజేందర్‌తో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చూస్తానన్నారు. ఈ ఆస్పత్రికి మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ రవూఫ్ ఉద్దీన్, ఏఓ శ్రీనివాసరాజు తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ మజహర్ ఉల్లా తదితరులు

19 షాప్‌ల బహిరంగ వేలం

చార్మినార్: 2 బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీలోని వెల్ఫేర్ అసోసియేషన్ పిల్లి గుడిసెలు ఆధ్వర్యంలో 19 షాప్‌లకు సోమవారం వేలం జరిగింది. డబుల్ బెడ్‌రూం నెల వారి మెయింటెనెన్స్ కోసం జీహెచ్ఎంసీ హౌసింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మించిన షాప్‌లకు ఓపెన్ ఆక్షన్ జరిగింది. ఈ ఓపెన్ ఆక్షన్‌లో మలక్‌పేట్ ఎమ్మెల్యే బలాలతో పాటు కార్పొరేటర్ అబ్దుల్ సలాం షహీద్, మాజీ కార్పొరేటర్ ముర్తుజా అలీ, జీహెచ్ఎంసీ హౌసింగ్ విభాగం ఈఈ వెంకటదాస్ రెడ్డి, డీఈ గంగాధర్, ఏఈ మహేష్, రఘురాం, ప్రవీణ, జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ సర్కిల్–6 ఏఈ మల్లికార్జున్, సైదాబాద్ తహసీల్దార్ వేణుగోపాల్, హరిబాబు పాల్గొని షాప్‌లను వేలం వేశారు. ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ.. వేలంలో షాప్‌లు పొందిన కిరాయిదారులు ప్రతినెలా తప్పనిసరిగా నెల అద్దె చెల్లిస్తూ అసోసియేషన్ నిబంధనలను పాటించాలన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మస్తాన్, పిల్లి గణేష్, మన్సూర్, తాహెర్, యూసుఫ్ పాల్గొన్నారు.